


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 117 మంగళవారం 29-04-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## మిస్ వరల్డ్ పోటీలకు
# పటిష్ట ఏర్పాట్లు

**లోటుపాట్లు లేకుండా పక్కాగా భద్రతా చర్యలు**

**చారిత్రక ప్రాంతల సందర్శనకు ఏర్పాటు చేయండి**

**అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,ఏప్రిల్29:** మిస్ వరల్డ్ పోటీలను అ÷-యతంత కట్టుదిట్టమైన భద్రతమధ్య నిర్వహించాలని, ఎక్కడా లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోటీల్లో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉన్నతాధికారులనురేవంత్ రెడ్డి ఆదేశించారు. అందులోభాగంగా ఎయిర్ పోర్టులు, అతిథులు బస చేసే హోటళ్లతోపాటు అందాల పోటీలు జరిగే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ పోటీలకు వచ్చే అతిథులు .. తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు- చేయాలన్న సూచించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు సీఎం వివరించారు. అలాగే నగరంలో పెండింగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఇవి మే 7వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. వేర్వేరు వేదికలపై వేర్వేరు థీమ్‌లతో వీటిని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు.దేశ,విదేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు అతిథులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్ తరలిరానున్నారు. మే 10వ తేదీన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీ-లు ప్రారంభమవుతున్నాయి. మే 12వ తేదీన బుద్ధభవన్‌లో అందాల భామలతో అధ్యాత్మిక పర్యటన ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్, హదరాబాద్‌లలో హెరిటేజ్ వాక్‌లు ఏర్పాటు- చేశారు. ఇక మే 13వ తేదీన చౌమహల్లా ప్యాలెస్‌లో సుందరాంగులు, అతిథులకు వెలకం డిన్నర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## పెగాసస్ వ్యవహారంపై సుప్రీం
# సంచలన వ్యాఖ్యలు

**దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పేంటని ప్రశ్న**

**పహల్గాం దాడులతో పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు**

**పెగాసస్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం వెల్లడి**



**న్యూఢిల్లీ,ఏప్రిల్29:** దాదాపు నాలుగేళ్ల క్రితం దేశ రాజకీయాలను కుదిపేసిన పెగాసస్ వ్యవహారం పై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పు లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ స్పైవేర్‌ను వినియోగించి దేశంలోని పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖులపై నిఘా పెట్టారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. జాతీయ భద్రతా ప్రయోజనాల కోసం ఓ దేశం స్పైవేర్‌ను కలిగి ఉండటం తప్పులేదని కోర్టు స్పష్టంచేసింది. అయితే,అది ఎలా,ఎవరిపై ఉపయోగిం చారన్న దాని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. పెగాసస్ ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది.ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. ప్రస్తుతం మన దేశం ఎలాంటి పరిస్థితిలో ఉందో అందరికీ తెలుసు. మనం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఇక, సాంకేతిక బృందం నివేదిక గురించి మాట్లాడుతూ.. దేశ భద్రత, సార్వభౌమత్వానికి సంబంధించిన నివేదికను బహిర్గతం చేయడం సరికాదు. ఒకవేళ ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు దాని గురించి తెలుసుకోవాల నుకుంటే.. వారికి సమాచారం అందిస్తాం. అంతేగానీ.. వీధుల్లో చర్చించుకునే ఓ డాక్యుమెంట్‌గా ఈ నివేదిక మారకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈసందర్భంగా పిటిషన్ తరఫున న్యాయవాది మాట్లాడుతూ.. పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగిస్తోందా? లేదా అన్న విషయాన్ని కేంద్రం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఉగ్రవాదం అణచివేతలో
# సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

**సైన్యం నిర్ణయం మేరకు ఆపరేషన్ నిర్వహణ**

**భారత సైన్యం శక్తి సామర్థ్యాలపై అపార నమ్మకం**

**ఉన్నతస్థాయి సమీక్షలో ప్రధాని మోడీ విస్పష్ట ప్రకటన**



**న్యూఢిల్లీ,ఏప్రిల్29:** ఉగ్రవాదాన్ని అణిచివేసే విషయంలో సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్టు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆపరేషన్ నిర్వహణ, సమయం, తేదీ, టార్గెట్‌లను సైన్యమే నిర్ణయిస్తుందని, భారత దళాల సామర్థంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని చెప్పారు. పహల్గాం దాడి అనంతర పరిణామాలు, భద్రత, సన్నద్ధతపై ప్రధానమంత్రి తన నివాసంలో మంగళవారం సాయంత్రం కీలక సమావేశం నిర్వహించారు. సుమారు గంటన్నర సేపు ఈ సమావేశం జరిగింది. పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు దారుణ మారణహోమానికి పాల్పడి వారం రోజులు పూర్తయింది. ఈ ఘటనలో 26 మంది పర్యాటకులు మృత్యువాత పడ్డారు. ఈ దాడి తర్వాత కేంద్రం పాకిస్థాన్‌కు బుద్ధి వచ్చేలా పలు నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద నిర్మూలనకు దృఢచిత్తంతో ఉన్నమని ప్రధాని తెలిపారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడం జాతీయ సంకల్పం అని ఆయన అన్నారు. సాయుధ దళాల సామర్థంపై పూర్తి విశ్వాసం ఉందని ఆయన తెలిపారు. తీవ్రవాదం అణిచివేయడంలో, అందు కు తగిన కార్యాచరణ రూపొందించుకోవడంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఎప్పుడు, ఎలా స్పందించాలో నిర్ణయం తీసుకొనే స్వేచ్ఛ పూర్తిగా సైన్యానిదే అని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని అధ్యక్షతన ఈ సమావేశం దాదాపు గంటన్నరపాటు- కొనసాగింది. ఈ సమావేశంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ పాటు- వివిధ దళాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేయాలనేదే దేశ సంకల్పమని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు.చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ సహా త్రివిధ దళాల అధిపతులతో ఉన్నత స్థాయి సమావేశం సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం దేశంలో అంతర్గత భద్రత, సరిహద్దులో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోదీ తన నివాసంలో కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ.. ఉగ్రవాదులు, వారిని పెంచి పోషిస్తున్న వారిని పాతాళంలో తొక్కేస్తామని స్పష్టం చేసినట్లుతెలుస్తోంది.

## నేడు తెలంగాణ
# టెన్త్ ఫలితాలు విడుదల

**ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ**

**హైదరాబాద్,ఏప్రిల్29:** తెలంగాణ పదో తరగతి ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ సారి కొత్తగా మార్కులతో పాటు- సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ ప్రకటించ నున్నారు. ఆ విధంగానే మార్క్స్ మెమోలు జారీ కానున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగిన పది పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. విడుదలయిన పదో తరగతి ఫలితాలను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఇక నుంచి పదో తరగతి మెమోల్లో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. జీపీఏ అనేది తీసివేయనున్నారు. మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు. చివరగా విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా? అనేది వివరంగా ఇస్తారు. ఇంకా బోధనేతర కార్యక్రమంలో స్టూడెంట్స్‌కు గ్రేడ్లు ఇస్తారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.



## కాళేశ్వరం అవినీతిని
# కప్పిపుచ్చే యత్నం

**బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్**

**హైదరాబాద్,ఏప్రిల్29:** కాళేశ్వరం ప్రాజెక్టులో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా భారాస నేతలు సిగ్గుపడటం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. కావాలని ఎదురుదాడి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇంతపెద్ద కుంభకోణం జరిగి లక్షకోట్లు నీటి పాలైతే దానిమీద వారికి చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. 'ఎన్‌డీఎస్‌ఏ ఎవరు..? వాళ్లెవరు నివేదిక ఇవ్వడానికి' అని కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎక్కువ కమీషన్లు వస్తాయని గత ప్రభుత్వ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన నివేదికపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కమీషన్ల కోసం ప్రాజెక్టు అంచనాను భారీగా పెంచుకుంటూ పోయారని మండిపడ్డారు. రూ.80వేల కోట్లకు అనుమతులు తీసుకుంటే..ఇప్పటికే రూ.లక్ష కోట్లు దాటిపోయిందని అన్నారు. వివిధ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నారు. అధికశాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు తీసుకున్నారు. భారాస హయాంలోనే ప్రాజెక్టు నిర్మించారు. వాళ్ల హయాంలోనే కూలిపోయింది. ఇంతకన్నా సిగ్గుచేటు మరోటి ఉండదన్నారు. బ్యారేజీ పూర్తయిన తొలి ఏడాదిలోనే లోపాలు బయటపడ్డాయి. లోపాలు ఉన్నాయని ఇంజినీర్లు చెప్పినా సరే.. పట్టించుకోకపోవడంతో నష్ట తీవ్రత పెరిగింది.

# దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి

**- రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం - భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి**




**వరంగల్,ఏప్రిల్29:** దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి నిలుస్తుందని రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్న సంకల్పంతో ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ చట్టాన్ని తెచ్చిందని అన్నారు. ఈ చట్టం రైతులకు శ్రీరామరక్ష అని అన్నారు.భూ భారతి 2025 చట్టంపై మంగళవారం వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ ప్రారంభానికి ముందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం భూ భారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించి అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు.అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ధరణి వల్ల రైతుల వారసత్వంగా వచ్చే భూమిని అనుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డాయని, వాటి చిక్కుముడి విప్పడానికే భూ భారతి దోహదపడుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచల వ్యవస్థను తీసుకువచ్చినట్లు- తెలిపారు. సభలో రైతులు కొంగరి భాస్కరరావు, విజయ్ కుమార్, గోపాల రాధాకృష్ణ సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ప్రజలకు అందినప్పుడు దానికి సార్ధకత చేకూరుతుందని, అందుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, భూముల సర్వే, మ్యాప్ తయారీ , పెండింగ్ సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు నిజాయితీగా పనిచేయాలని, లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వరంగల్ నగర పరిధిలోని 32వ డివిజన్ బిఆర్‌నగర్‌లో మంగళవారం సన్నబియ్యం లబ్దిదారుడు సింగబోయిన అనిల్ కుమార్ ఎల్లమ్మ ఇంట్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంఎల్ఏ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, బల్దియా కమిషనర్ అశ్విని థానాజీ వాకడే భోజనం చేశారు. లబ్ధిదారులు అందించిన ఆతిథ్యానికి ముగ్ధులైన మంత్రులు అన్నదాత సుఖీభవ అంటూ కుటుంబ సభ్యులను శాలువతో సత్కరించి, నజరానా అందజేశారు.

## ఆపరేషన్ కగార్
# నిలిపివేయాలి

**- ఆదివాసీల ప్రయోజనాలకు విఘాతం కలిగించొద్దు**

**- మంత్రి సీతక్క వెల్లడి**

**వరంగల్,ఏప్రిల్29:**

ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు.మావోయిస్టు పార్టీలను సమూలంగా అంతమొందించడమే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌పై మంత్రి సీతక్క స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ, చత్తీస్‌గడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని అన్నారు. మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని తెలిపారు. అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలని సూచించారు. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసి బిడ్డగా కోరుకుంటున్నానని తెలిపారు.

# భారత రాజ్యాంగ పరిరక్షణ - మనందరి బాధ్యత

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 29**



తొర్రురు మండలం కర్కాల గ్రామం నుండి హరిపిరాల గ్రామం వరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ సన్నాహ సమావేశం మరియు పాదయాత్ర కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని పాలకుర్తి శాసనసభ్యురాలు యశశ్విని రెడ్డి మరియు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు..పాదయాత్ర కర్కాల గ్రామంలో కొనసాగగా, ప్రజలు, మహిళలు కోలాట నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. కిలోమీటర్ల మేర సాగిన ఈ పాదయాత్ర భారత రాజ్యాంగాన్ని పరిరక్షించు కుందాం, దేశాన్ని పరిరక్షించుకుందాం అనే నినాదాలతో విజయవంతంగా ముగిసింది..భారత రాజ్యాంగ అమలుకు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా "జై బాపు, జై భీమ్" కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు..చేతిలో గాంధీ, అంబేద్కర్ చిత్ర పటం పట్టుకొని పాదయాత్రలో పాల్గొన్న ప్రజలందరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని, దానిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బ్లాక్ మండల నాయకులు, స్థానిక ప్రజలు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలి

## ఇల్లెందు ఏరియా జిఎం కార్యాలయం ముందు కార్మిక సంఘాల ధర్నా

**తొలిసమయం, ఇల్లందు.ఏప్రిల్, 29.**

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని,సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం ఇల్లెందు ఏరియా జిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి జిఎం ఈసం కృష్ణ గారికి వినతిపత్రం సమర్పించారు. లిసింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి.రాసుద్దీన్,మోటార్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు,టి ఎన్ టి యు సి జిల్లా నాయకులు ముద్రగడ వంశీ పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమన వేతనాలు అమలు చేయడం లేదని,జేబీసీసీఐ నిర్ణయించిన హెచ్ పి సి వేతనాలు సింగరేణిలో ఇవ్వడం లేదని విమర్శించారు.ఇప్పటికైనా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరికీ మేడే సందర్భంగా వేతనాలను పెంచాలని,పర్మినెంట్ చేయాలని,చట్టబద్ధమైన హక్కులు,సౌకర్యాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో జి ఎల్ బి కె ఎస్ రాష్ట్ర నాయకులు బయ్యా వరప్రసాద్,జిల్లా నాయకులు పోశం బాబు,ఐఎఫ్టియు జిల్లా నాయకులు



డి.మోహన్ రావు,ఆదెర్ల అంజయ్య,తొగర సామెల్,రావురి ఉపేందర్ రావు,టీయుసిఎం చారి, లాలు,మహేందర్,టీ ఎన్ టి యు సి జిల్లా నాయకులు చందావత్ రమేష్ బాబు,శ్యామ్ తివారి తదితరులు పాల్గొన్నారు.

# మేడే జయప్రదం చేయండి

**మే 20 దేశవ్యాప్త సార్వత్రికసమ్మెలో పాల్గొనండి - సీఐటీయూ**

**అంగన్వాడీ ల అక్రమ అరెస్టు లను ఖండించండి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ.**

**తొలిసమయం, ఇల్లందు.ఏప్రిల్, 29.**



అంగన్వాడీ కొమరారం, రొంపేడు , స్టేషన్ బస్తీ, ముకుందాపురం ఐసీడీఎస్ సెక్టార్ ల జనరల్ బాడీ సమావేశాలలో సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, సీటు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ, ప్రాజెక్టు కార్యదర్శి కళ్లేపల్లి మరియా లు పాల్గొని మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా కార్మిక పని ప్రదేశాలలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం కొమరారం సెక్టార్ లో ఇల్లందు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి అరుణ గారికి మే 20 న జరిగే సార్వత్రిక సమ్మె కు సంబంధించిన నోటీసు ను అందించారు. ఈ సందర్భంగా నబి, కృష్ణ లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ తెచ్చిన 4 లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె బీఎమ్మెస్ మినహా అన్నిజాతీయ కార్మిక సంఘాలు,స్థానిక సంఘాలు సమ్మె లో భాగస్వామ్యం అవుతున్నాయని ఇది చారిత్రాత్మక సమ్మె అని అన్నారు. ఈరోజు తెల్లవారు ఝామున ఇల్లందు పోలీసులు మహిళలు అని చూడకుండా అక్రమంగా అరెస్టు చేయడాన్ని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ తీవ్రంగా ఖండించారు. మంత్రి సీతక్క క్యాంప్ ఆఫీస్ ను ముట్టడి చేస్తున్నారనే నేపం తో ముందస్తుగా ప్రాజెక్టు కార్యదర్శి కళ్లేపల్లి మరియా, సరస్వతి, కే అరుణ లను ఇల్లందు పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమాలలో సీ హెచ్ రాంబాయి, ఎస్ కే ఫాతిమా,దీప్తి, పార్వతి పద్మ, ఆలేటి సంధ్య,వెంకటమ్మ, దయావతి, రమాదేవి, అరుణ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్‌ను కలిసిన ఇల్లందు తెలుగు తమ్ముళ్లు

**తొలిసమయం, ఇల్లందు.ఏప్రిల్ 29.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బూర్గన్ శ్రీనివాసరావు ను ఇల్లందు తెలుగుదేశం పార్టీ నాయకులు కలిశారు శ్రీనివాస రావు తన సొంత పని నిమిత్తం ఇల్లందు రాగా తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో ఇల్లందు తెలుగు తమ్ముళ్లు వారిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అత్యంత విజయవంతంగా పాలనా అందిస్తుంది అని రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో కూడా అత్యంత బలమైన శక్తిగా మారుతుందని ఆ దిశగా చంద్రబాబునాయుడు అడుగులు వేస్తున్నారని ధైర్యంగా ఉండి పార్టీని ప్రజలు తీసుకెళ్లాలని వారు సూచించారు అనంతరం ముద్రగడ వంశీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఇల్లందులో బలంగా ఉందని నిరంతరం ప్రజల్లో ఉండి పనిచేస్తున్నామని చంద్రబాబు గారి స్ఫూర్తి తో ముందుకు వెళుతున్నామని వారు తెలిపారు సభ్యత్వంలో కూడా అత్యధికంగా చేసి రాష్ట్ర పార్టీ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నామని వారికి తెలిపారు ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు,తెలుగుదేశం పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షులు పాలమాలు బాలకృష్ణ,టీడీపీ సీనియర్ నాయకులు శ్యామ్ తీవరి, కారు నర్సన్న, చెలిమల బాబు,మైపా బాలరాజు, అయ్యోరి నాగరాజు,దేశవత్ శ్రీహరి, గుగులోత్ రాందాస్, మాటేలా రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు



# భూ భారతి చట్టంపై అవగాహన

## ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం

## ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మరియు జిల్లా కలెక్టర్



**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 29**

దంతాలపల్లి మండలం కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగహన సదస్సులో జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ ప్రభుత్య విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను అధికారులు రైతులకు వివరించారు.రైతులు అడిగిన సందేహాలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు.భూ రికార్డులలో తప్పులను సరిదిద్దడానికి, రైతులకు మెరుగైన సేవలు అదించడానికి భూ భారతి – 2025 ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు.అనంతరం ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్ గారు మాట్లాడుతూ ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించడానికి అవకాశం లభించిందని అన్నారు.భూ సమస్యలను పరిష్కరించడానికి ఎప్పటికప్పుడు కొత్త చట్టలను రూపొందించుకుంటున్నామని తెలిపారు. 1971లో ఆర్ఓఆర్ చట్టం, 2020లో ధరణి, ఇప్పుడు భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. భూ భారతి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడానికి,భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభించిదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు.అలాగే పార్ట్ బీ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు.

# జాతీయ కీటక జనిత నివారణ

## జోనల్ ఆఫీస్ మలేరియా అధికారి ఈ నాగయ్య వరంగల్

**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 29**



తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందుఈ నాగయ్య అసిస్టెంట్ డైరెక్టర్ తనిఖీ చేసినారు. ఈ తనిఖీల్లో భాగంగాస్థానిక వైద్యాధికారి తో డాక్టర్ జ్వలిత గారితో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య మెదడు వాపు వ్యాధుల గురించి క్లుప్తంగా వివరించారు.మరియు ల్యాబ్‌ను సందర్శించి ల్యాబ్ టెక్నీషియన్స్ పలు సూచనలు చేశారు. వాటిలో భాగంగా కీటక జనిత వ్యాధులకు సంబంధించిన పోస్టర్లను ల్యాబ్లో ప్రదర్శించాలని తెలిపారు. గత మూడు సంవత్సరాలకు సంబంధించిన వివరాల పట్టికను ప్రదర్శించాలని తెలిపారు. ల్యాబ్ లో ఉండవలసిన రికార్డు లు %వీ1, వీ2, వీ%3, మరియు %వీ%4 సక్రమంగా నిర్వహించాలని సూచించారు. తరువాత పెద్ద వంగర మండలం లోని పోచారం గ్రామానికి సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీరాములు, మరియు ఏ యన్ యం తో కలిసి ఫిబ్రవరి 2025 లో నమోదైన డెంగ్యూ పాజిటివ్ కేసు ఇంటిని సందర్శించి వారి కుటుంబ సభ్యులతో డెంగ్యూ వ్యాధి ఏ విధంగా వచ్చినది ఎక్కడ చికిత్స తీసుకున్నారు మరియు నివారణ చర్యలు తీసుకు నారా లేదా అని ప్రస్తుతం ఆ బాలు ని పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. నివారణ కార్యక్రమంలో భాగంగా స్ప్రే చేసిన ఇళ్లను తనికి చేశారు . మరియు శుక్రవారం కార్యక్రమాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్వలిత, డాక్టర్ మీరాజ్, డాక్టర్ నందన, డిప్యూటీ డి యం హెచ్ ఓ తొర్రూరు సిబ్బంది కుసుమ విద్యా సాగర్ సి హెచ్ ఓ, వనాకర్ రెడ్డి డి పి యం ఓ, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీ రాములు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక విశ్వగురువు శ్రీ విశ్వ స్ఫూర్తి జన్మదిన సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**తొలి సమయం, మహబూబాబాద్ ఏప్రిల్ 29:**




ఆధ్యాత్మిక గురువు శ్రీ విశ్వ స్ఫూర్తి జన్మదిన సందర్భంగా స్ఫూర్తి కుటుంబం తెలంగాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో సెంటర్లో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.. మానవతో రక్షతి రక్షితః అనే గురు విశ్వ స్ఫూర్తి నినాదంతో.. మానవతా విలువల పరిమళాలు సమాజం లో వెదల్లడమే లక్ష్యంగా స్ఫూర్తి ట్రస్ట్ అనేక కార్యక్రమాలు చేపడుతుందని నిర్వాహకులు తెలియజేశారు, గా పుట్టినందుకు మానవత్వంతో బ్రతకాలని మానవతా సమాజం ఏర్పడాలనేదే గురు విశ్వస్ఫూర్తి ధ్యేయం అని నిర్వాహకులు తెలియజేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి ఎస్పీ తిరుమల రావు మరియు టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు. మండు టెండలో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయ వంతం అయ్యింది

# మేడే రోజున కామ్రేడ్ గంగిల్ల లింగారెడ్డి విగ్రహావిష్కరణ

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 29:**



హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో మే 1న ఉదయం 10 గంటలకు సిపిఐ సీనియర్ నాయకులు గంగిల్ల లింగారెడ్డి విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర సిపిఐ సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ఆవిష్కరించనున్నారని బికెఎంయు జాతీయ నాయకులు మోతె లింగారెడ్డి, హసన్ పర్తి మండలం సిపిఐ కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, ఆల్ ఇండియా ప్రోగ్రెస్ ఫోరం నాయకులు నేదునూరి రాజమౌళి తెలిపారు. మంగళవారం మండలంలోని అనంతసాగర్, మడిపల్లి, సుబ్బయ్య పల్లి, జయగిరి, మునిపల్లి, చింతగట్టు, ఎల్లాపూర్ గ్రామాలలో తిరిగి గంగిల్ల లింగారెడ్డి విగ్రహావిష్కరణ, వర్ధంతి సభను విజయవంతం చేయాలని వారు కోరారు. అలాగే మే 26,27 తేదీలలో హసన్ పర్తి మండల కేంద్రంలో జరుగు జిల్లా సిపిఐ మహాసభలను విజయవంతం చేయాలని మడిపల్లి గ్రామంలో గ్రామ శాఖ కార్యదర్శి జక్కుల సాంబరాజు నేతృత్వాన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు డి రాము, వెంకటేష్, సాంబరాజు, సమ్మయ్య, బుర్ర వెంకటేష్, బుర్ర చంద్రమౌళి, జక్కుల ఓదెల్, బుర్ర సుధాకర్, ముద్రవేణి రాజు, జక్కుల బన్నీ, జక్కుల అశోక్, ముంజ రంజిత్, అనిల్, జక్కుల రాజు, జక్కుల రాజ్ కుమార్, సమ్మయ్య, జంపాల రాము తదితరులు పాల్గొన్నారు.

# 139వ మేడేను జయప్రదం చేయండి

## ఐఎఫ్టియు విస్తృత ప్రచారం

**తొలిసమయం, ఇల్లందు.ఏప్రిల్, 29.**



కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా 139వ మేడేను వాడవాడన నిర్వహించాలని ఐఎఫ్టియు అనుబంధ తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు తోడేటి నాగేశ్వరరావు, ఎండి.రాసుద్దీన్, పిలుపునిచ్చారు. ఇల్లెందు సి హెచ్ పి కొల్ ట్రాన్స్పోర్ట్ కార్మికుల వద్ద పోస్టర్లను ఆవిష్కరించి,కరపత్రాలను పంచి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాలను నిలిపివేయాలని,కనీస వేతనం నెలకు26వేల రూపాయలు ఇవ్వాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు.మే 1నఇల్లందులో జరుగు ప్రదర్శనను కార్మికులు సంపూర్ణంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మోటార్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డి.మోహన్ రావు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి వెంకటేశ్వర్లు,ఐఎఫ్టియు జిల్లా సహాయకార్యదర్శి కొండపల్లి శ్రీనివాస్ నాయకులు మోరె వెంకటేశ్వర్లు,పి.రమేష్, యాకూబ్,బాలు తదితరులు పాల్గొన్నారు

# రాయపర్తి మండలం, పలు తండా వాసులను పరామర్శించిన పాలకుర్తి కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

**తొలి సమయం రాయపర్తి ఏప్రిల్ 29**



పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అనంతరం పాన్య నాయక్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోక్య నాయక్ గారు,ఆనారోగ్యంతో మరణించగా,ఈరోజు వారి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన .. పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఝాన్సీ రెడ్డి వెంట ఈ కార్యక్రమంలో బ్లాక్ అద్యక్షులు హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ కృష్ణ రెడ్డి, సీనియర్ నాయకులు బిల్లా సుదీర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ అశోక్, మరియు,మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తను పరామర్శించిన పాలకుర్తి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 29**



తొర్రురు మండలం గోపాలగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త యనమల సాలయ్యా ఈరోజు మృతి చెందగా విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ ఝాన్సి రాజేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రఘాడసానుభూతిని తెలిపారు..ఝాన్సి రెడ్డి వెంట.. మండల పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామస్థులు, తదితరులు, ఉన్నారు..

# చలో హెడ్ ఆఫీస్‌కు తరలి రావాలి-జె ఏ సి

## సింగరేణిలో పెరగని కాంట్రాక్టు కార్మికుల వేతనాలు

## ఒకే కుటుంబం ఒకే గమ్యం ఒకే లక్ష్యంలో నిర్లక్ష్యం

**తొలిసమయం, ఇల్లందు.ఏప్రిల్, 29.**



ఇల్లందు సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ సమావేశం, కొత్తపల్లి రఘు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు తాళ్లూరి కృష్ణ షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని సింగరేణిలో అనేక సమ్మెలు ధర్నాలు వినతి పత్రాలు అసెంబ్లీలో ప్రస్తావనలు జరిగిన ఈ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచే విషయంలో కాలయాపన చేస్తుంది అన్నారు. మేడే కానుకగా రాష్ట్ర ముఖ్యమంత్రి సింగరేణిని చూస్తున్నా ఉపముఖ్యమంత్రి గారు కాంట్రాక్టు కార్మికులకు మేడే కానుకగా వేతనాలు పెంచే ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడున్న కార్మికుల వేతనాలు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి యొక్క వేతనాలు లేకపోవడం వలన వారి కుటుంబాల పోషణ ఇబ్బందిగా మారిందన్నారు తక్షణమే రేవంత్ రెడ్డి గారు ఎన్నికల ముందు వేతనాలు పెంచుతానని హామీ ఇచ్చారని 17 నెలలు గడిచిన వేతనాలు పెంచకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు తక్షణమే జీతాలపై నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు వేముల గురునాథం పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంలో ప్రతి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం

## రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 29**

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డివరంగల్ నాని గార్డెన్స్ లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీమతి కొండ సురేఖ, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేదేతదితరులుభూ భారతి చట్టంలో ప్రతి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని.. రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. భూ భారతి - 2025 చట్టం పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా మంగళవారంవరంగల్ పట్టణంలోని నాని గార్డెన్స్ లో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారత్ చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే లతో కలసి పాల్గొన్నారు.సభా ప్రారంభానికి ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు.ఈ అవగాహన సదస్సులో ముందుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ సత్య శారద కూలంకషంగా వివరించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిమాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి దేశంలోని 18 రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించామని, దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకు వచ్చామని అన్నారు. రైతుల వారసత్వంగా వచ్చే భూమిలో అనుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డ ఈ ధరణి నుంచి చిన్న చిన్న సమస్యలు మార్చుకొనుటకు ప్రతిదీ కోర్టు ద్వారా పరిష్కరించుటకై నిరుపేద రైతులకు సాధ్యం కాలేదని, కానీ ప్రస్తుతం ఉన్న ప్రజా పాలన ప్రభుత్వ రైతు శ్రేయస్సు కోసం సమస్యలు పరిష్కరించుటకు రెండంచల వ్యవస్థను తీసుకువచ్చి రైతులకు అండగా నిలిచిందని అన్నారు. భూ భారతి చట్టం రైతుల పాలిట భద్రత నేస్తం అని అన్నారు.ఈ సభాముఖంగా రైతులైన కొంగరి భాస్కరరావు, విజయ్ కుమార్, గోపాల రాధాకృష్ణ గార్ల యొక్క సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పరిష్కరించుటకు మంత్రిగారు అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చామని, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన చట్టాన్ని అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఉపయోగపడే విధంగా చట్టాలను అమల్లోకి తీసుకువస్తుందన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను అందులోని అంశాలను పరిశీలించి, రాష్ట్రవ్యాప్తంగా మేధావులు, రైతులు సలహాలు సూచనలతో రూపొందించిన మార్గదర్శకాలతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. దేశం లోనే భూ సమస్యల పరిష్కారం కోసం అద్భుతమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. ఈ చట్టంలో ఫలితాలను చూడాలని రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. భూభారతి చట్టం పై రాష్ట్రం లోని అన్నీ మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్న మీ ఇంటి వద్దకే రెవెన్యూ అధికారులను పంపించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి వాటిని పరిష్కరిస్తారని అన్నారు. 2020లో వచ్చిన ధరణి చట్టానికి భూ సమస్యలను పరిష్కరించే ఎలాంటి రూల్స్ లేవన్నారు. ప్రతి భూ సమస్య పరిష్కారానికి భూభారతి చట్టంలో మార్గాలు ఉన్నాయన్నారు. సాదా బైనమా అంశాలను ధరణిలో పొందు పరచలేదన్నారు. ధరణి విషయమై భూ సమస్యల పరిష్కారం కోసం కోర్టుల వరకు వెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్రంలో అప్పుల భారం ఉన్నా కూడా పేదవాడి కలను సాకారం చేసేందుకు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. పేదవారికి చెందిన భూమిని పేదవారికే ఇచ్చేందుకు భూ భారతి చట్టం తోడ్పడుతుందన్నారు. ఏ ఒక్క నిరుపేద రైతన్న ఏ ఆఫీస్ చుట్టూ తిరిగినవసరం లేదని, మీ ముందుకే అధికారులు వస్తారని అన్నారు. రైతులకు ఒక్క పైసా కూడా ఖర్చు లేనివిధంగా భూ భారతి చట్టం ద్వారా భూ సమస్య పరిష్కారానికి ఉపయోగ పడుతుందన్నారు. అప్లికేషన్ ఫారాన్ని అధికారులే అందజేస్తారని అన్నారు. భూ సమస్యలు శాశ్వతంగా.. సులువుగా పరిష్కారమయ్యే విధంగా భూభారతి చట్టం రూపొందించినట్లు చెప్పారు. ఈనెల 30 వరకు అన్ని మండలాల్లో భూభారతి చట్టంపై రైతు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో పైలెట్ గా ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని భూ భారతి చట్టం ద్వారా పరిష్కార మార్గాలను అధికారులు తెలియజేస్తారన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ప్రభుత్వం మండలాల్లో భూభారతి చట్టం సదస్సును నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ మూడవ తేదీన ప్రతి రెవెన్యూ గ్రామానికి ప్రతి భూ సమస్యల పరిష్కారానికి చట్టం ద్వారా అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో చట్టాలను అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు తీసుకువచ్చిన భూభారతి చట్టం అమలులో అధికారులు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అధికారులు ఎక్కడైనా తప్పు చేసినట్లయితే చర్యలు ఉంటాయన్నారు. సాదా బైనామా దరఖాస్తులను కూడా భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. భూభారతి చట్టం ద్వారా పేద ప్రజలకు తప్పనిసరిగా న్యాయం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టం రైతుల చుట్టమని పేర్కొన్నారు. న్యాయమైన ప్రతి సమస్యను అధికారులు పరిష్కరించాలని సూచించారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, 20 లక్షల ఇళ్లను కట్టించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. మొదటి విడతలో నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం అత్యంత నిరుపేదలకు అందిస్తుందన్నారు. తమది పేదల ప్రభుత్వం అని పేర్కొన్నారు. పేదవాడి ప్రభుత్వము. సన్న బియ్యం మాదిరిగానే భూభారతి చట్టంతో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఎన్ని ఇబ్బందులు ఉన్నా అంకితభావంతో ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం నుంచి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆచరణీయంగా అమలు చేస్తున్నామని, మహాలక్ష్మి పథకం ద్వారా ఆడపడుచులను ఉచితంగా ప్రయాణం కల్పించిందని, గృహలక్ష్మి పథకం ద్వారా ఐదు వందల రూపాయలకే సిలిండర్, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల బీమా పెంపు, సన్న బియ్యం పథకం ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలను ప్రజల వద్దకు తీసుకువచ్చి అర్హులైన లబ్ధిదారులకు అందించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అన్నారు.రైతుల సన్న బియ్యం పంటకి 500 రూపాయలు బోనస్ ప్రకటించి రైతన్నకు నేస్తంగా నిలిచిందని అన్నారు.రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి. లిశ్రీమతి కొండ సురేఖ మాట్లాడుతూఆత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు - భూ భారతి చట్టం అని ఈ చట్టం లో హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, మ్యాప్ తయారీ ,పెండింగ్ సాదాబైనామా ధరఖాస్తుల పరిష్కారం అవకాశం ఉందన్నారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయాలని, భూమి హక్కులు మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదుకు, పాసు పుస్తకాలలో భూమి పటం ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారనికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, వ్యక్తికి ఆధార్ భూమికి భూధార్ కార్డుల జారీ చేస్తున్నట్లు చట్టంలో ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులతో పాటు వరంగల్, ఖిలా వరంగల్ మండలాల్లోని రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా పుట్టినరోజు వేడుకలు

## దంతాలపల్లి మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న



**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 29**

దంతాలపల్లి మండల కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్ లో దంతాలపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా డోర్నకల్ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మరియు పిఏసిఎస్ చైర్మన్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంపేట సురేష్ తండా రాములు సాయి సంపత్ నెమ్మది ఉమా గిర్వాణి తదితరులు పాల్గొన్నారు.

# ఉదారత చాటుకున్న మంత్రి పొంగులేటి

## బాలిక చదువుకు ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 29**

వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్ లో భూభారతి చట్టం-2025 అవగాహన కార్యక్ర మంలో పాల్గొనడానికి వేదిక వద్దకు చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్కడే ఒక వృద్ధురాలు కాగితం చేతిలో పట్టుకొని దీన స్థితి లో ఏదో అవసరం కోసం వేచి చూస్తున్నట్లుగా ఉండడాన్ని గమనించిన మంత్రి స్వయంగా వేదిక పై నుండి నిలబడి ఆ వృద్ధురాలిని వేదిక మీదకు ఆప్యాయం గా పిలిచి ఇక్కడికి ఎందుకు వచ్చావు అమ్మా.. అని సమస్యను గురించి ఆరా తీయగా.. ఆ వృద్ధురాలు బదులిస్తూ తన పేరు వేల్పుల ఊర్మిళ అని 41 వ డివిజన్ శంభునిపేటలో తన నివాసమని, తన మనవరాలు వేల్పుల లిటి ఇటీవల 4 వ తరగతి పూర్తి చేసుకుని సెయింట్ గాబ్రియల్ పాఠశాలలో 5 వ తరగతి లో ప్రవేశానికి పరీక్ష రాసి సీటు సాధించడం జరిగిందని, కానీ లిటి తల్లిదండ్రులు మనస్పర్థల వల్ల వేరు గా ఉంటున్నారనీ, తన మనవరాలికి సీటు దక్కినప్పటికిని చదివించే స్తోమత తనకు లేదని మంత్రి వద్ద వాపోగా, వెంటనే స్పందించిన మంత్రి చదువు కోవడానికి అయ్యే వ్యయాన్ని భరిస్తానని ప్రకటించి మంత్రి చూపిన ప్రోత్సాహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# దేశ రాష్ట్ర నాయకులకు రాజనాల విన్నపం

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 29**



రాజకీయ నాయకులకు. విన్నపం. రాజకీయ పార్టీ నాయకులకు నేను ఒకటే చెప్తున్నా. భారతదేశ మరియు. 28. రాష్ట్రాల అధికార అనధికార పార్టీల నాయకులకు ఒకటే చెబుతున్న. మీరు ఒకరి మీద ఒకరు కేసులు. మరియు బూతులు. తిట్టుకోవడం మానుకోవాలి. లేకపోతే భారత దేశ ప్రజలు నాయకులకు బుద్ధి చెప్తారు. ఉదాహరణ తమిళనాడులో కరుణానిధి. మరియు జయలలిత. ఒకరి మీద ఒకరు కేసులు పెట్టుకొని. ఈరోజు ఇద్దరూ లేరు మిగిలింది మంచి గురించి పోరాడండి అభివృద్ధికి గురించి పోరాడండి దయచేసి ఇది ఒక విన్నపం. మీ రాజనాల శ్రీహరి

# రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఘన పల్కిన రాష్ట్ర అటవీ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ



రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా వరంగల్ మామునూర్ హెలిప్యాడ్ కు మంగళవారం చేరుకోగా,గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే తదితరులు పూల మొక్కలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ, తహసీల్దార్, ఎంపిడివో, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం

## పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 29**

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలోనే పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.

స్టేషన్ ఘనపూర్ మండలం తానేదార్ పల్లి గ్రామంలో మార్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం అవుతోందని అన్నారు. నియోజకవర్గంలో మండలానికి ఒక గ్రామం చొప్పున పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసినట్లు అందులో భాగంగా స్టేషన్ ఘనపూర్ మండలంలో తానేదార్ పల్లి గ్రామాన్ని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.అందుకే ఒక్క తానేదార్ పల్లి గ్రామంలోనే 112ఇందిరమ్మ ఇళ్లతో పాటు అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన వాళ్ళు వెంటనే పనులు ప్రారంభించాలని, ఇప్పటికే పనులు ప్రారంభించిన లబ్ధిదారులకు లక్ష రూపాయలు జమ అయ్యాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు 600అడుగులు మించకుండా ఇళ్ల నిర్మాణం చేసుకోవాలని సూచించారు. వచ్చే వర్షాకాలం లోగ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఆ దిశగా అధికారులు, లబ్ధిదారులు పనులు వేగవంతం చేయాలని అన్నారు. రాష్ట్రంలో రెండు అతి ముఖ్యమైన పథకాల ద్వారా రైతులకు, పేద ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. అవి సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు 500బోనస్, రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలు అని అన్నారు. 25లక్షల మంది రైతులకు ఒక ఏడాదిలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేయడంతో పాటు ఉచిత కరెంట్, రైతు భరోసా, 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు.ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధి విషయంలో 15ఏళ్ళు నష్టపోయమని అన్నారు. ఎమ్మెల్యే ఎవరు అంటే చెప్పుకోవడానికి సిగ్గు పడాల్సిన పరిస్థితి ఉండేదని అన్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే ఎవరు అంటే కడియం శ్రీహరి అని గర్వంగా చెప్పుకునే విధంగా నా పని తీరు ఉంటుందని స్పష్టం చేశారు. ఒక్క ఏడాదిలోనే 800కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు తీసుకువచ్చానని తెలిపారు. వందల ఎకరాలు, వేల కోట్లు అక్రమంగా సంపాదించుకున్న వారు ఈ రోజు మాట్లాడుతున్నారని ఏద్దేవా చేశారు. త్వరలోనే విశ్వనాథపురం క్రాస్ రోడ్ నుండి తమ్మడపల్లి (జీ) వరకు డబుల్ రోడ్డు నిర్మించనున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తానని, అందుకు మీ అందరి సహకారం, ఆశీర్వాదం ఉండాలని కోరారు.

# తెలంగాణ జల సిద్ధాంతకర్త ఆర్ విద్యాసాగర్ రావు



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 29**

మాజీ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్య, మాజీ చీఫ్ విప్, బీఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆర్ విద్యాసాగర్ రావు తెలంగాణ తాగునీటి తండ్లాటను తీర్చడంలో విశేష కృషి చేశారు ఆయన వర్ధంతి కార్యక్రమాన్ని బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్య, మాజీ చీఫ్ విప్, బీఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్,ఆర్ విద్యాసాగర్ రావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారుఅనంతరం వారు మాట్లాడుతూఆయన కేంద్ర జల కమిషన్‌లోని జల వనరుల మంత్రిత్వ శాఖకు చీఫ్ ఇంజనీర్ గా పని చేశారని అన్నారుతెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, ఆయన తెలంగాణ ప్రభుత్వానికి నీటిపారుదల సలహాదారుగా పని చేశారుఆయన తెలంగాణలోని నీటిపారుదల ప్రాజెక్టులపై విశేషమైన అవగాహన, రూపకల్పనలు చేశారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతానికి నీటి కేటాయింపులో అన్యాయాలను ఎత్తిచూపడంలో కీలకపాత్ర పోషించారు.తెలంగాణలో నీటిపారుదల రంగానికి ఆయన చేసిన అపారమైన కృషికి గాను డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి ఆర్.విద్యాసాగర్ రావు డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అని పేరు పెట్టారు. ఫ్లోరైడ్ ప్రభావిత నల్గొండ జిల్లాకు సురక్షితమైన తాగునీటి కోసం మరియు తెలంగాణ ప్రాంతంలోని శుష్క భూములకు నీటిని అందించాలని ఆయన పోరాడారు.తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సర్, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావులతో కలిసి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఆయన పనిచేశారని వివరించారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతానికి సాగునీటి రంగంలో జరిగిన అన్యాయాలను వ్యాప్తి చేయడం ద్వారా ఆయన ఉద్యమానికి బలమైన పునాది వేశారని గుర్తు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు, పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం , డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు , దేవాదుల ప్రాజెక్టు, కంతనపల్లి ప్రాజెక్టు, సీతారామ ప్రాజెక్టు సహ పలు ప్రాజెక్ట్ ల ప్రణాళిక మరియు పునఃరూపకల్పనలో, మహారాష్ట్రతో అంతర్రాష్ట్ర ఒప్పందాలను సమన్వయం చేయడంలో, చెరువుల పునరుజ్జీవనం మరియు పునరుద్ధరణ, మిషన్ కాకతీయ , లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు నిర్వహణ మరియు నిర్వహణ మార్గదర్శకాలను రూపొందించడంలో ఆయన సహకారం అపారమైనదని గుర్తు చేశారు.కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్ చెన్నం మధు, డివిజన్ ప్రెసిడెంట్ అనిల్, మైనార్టీ నాయకులు నాయీముద్దీన్, నాయకులు వెంకన్న, వినీల్ రావు, రమేష్,రాకేష్ యాదవ్, శ్రీకాంత్ చారి, రఘు, సంపత్, మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం

## హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 29**

హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్కపల్లి లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పరకాల ఆర్డీవో నారాయణ, తహసీల్దార్ నాగరాజుహనుమకొండ: భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని, ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్కపల్లి లోని సాయిరాం గార్డెన్ లో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా అందులోని అంశాలను పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ రైతులకు, ప్రజలకు చదివి వినిపించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పలు భూ సమస్యలను కలెక్టర్, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి ఉన్న అవకాశాలను ఈ సందర్భంగా రైతులకు ప్రజలకు ఆర్డీవో, తహసిల్దార్ వివరించారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సులో పాల్గొన్నరైతులు, ప్రజలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతి మండలంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను ముద్రించిన కరపత్రాలను చదివి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. కొద్ది రోజుల్లోనే ప్రతి రెవెన్యూ గ్రామంలో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించుకోనున్నట్లు తెలిపారు. రికార్డుల్లో చోటు చేసుకున్న తప్పులను సవరించుకునేందుకు భూభారతి చట్టం ద్వారా అవకాశం



ఉందన్నారు. తప్పుగా ఏవైనా పాస్ బుక్కులు ఇచ్చినట్లయితే వాటిని క్యాన్సిల్ చేసే అవకాశం ఉందన్నారు. వచ్చే ఏప్రిల్ వరకు పహాణీల్లో తప్పులను సవరించుకునే అవకాశం ఉందన్నారు. భూభారతి చట్టంలో ముఖ్యమైన అంశం అప్పీలు వ్యవస్థ అని పేర్కొన్నారు. భూ సమస్యలు ఉన్నట్లయితే వాటిపై అప్పీలు చేసుకునే అవకాశం భూభారతి చట్టంలో ఉందన్నారు. 90% భూ సమస్యలు జిల్లాలోనే పరిష్కరించుకునే అవకాశం భూభారతి చట్టం కల్పించిందన్నారు. 15 రోజుల్లో భూభారతి చట్టం ఆన్లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.భూభారతి చట్టంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనపరిచిన నడికూడ జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు వైష్ణవి, హరీష్, ఊమిక కు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అదేవిధంగా భూభారతి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# భద్రకాళి చెరువు పూడికతీత పనులు మరింత వేగవంతంగా సాగాలి



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 29**

సాగునీటి పారుదల శాఖ అధికారులకు ప్రభుత్వ స్థలాల జాబితాను వెంటనే అందజేయాలిహనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యభద్రకాళి చెరువు పూడికతీత మట్టిని డంపింగ్ చేసే ప్రభుత్వ స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదఅనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో సమీక్షించిన కలెక్టర్లుహనుమకొండ : నగరంలోని భద్రకాళి చెరువు పూడికతీత పనులు మరింత వేగవంతంగా సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని డంపింగ్ చేయడానికి ప్రతిపాదిత ప్రభుత్వ స్థలాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, రెవెన్యూ, సాగునీటిపారుదల, కుడా, ఇతర శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పూడికతీత పనులకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించి వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సోమవారం హైదరాబాద్ లోని జల సౌదలో భద్రకాళి చెరువు పూడికతీత పనులపై రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాకు చెందిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, సాగునీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన విషయం విధితమే.రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు హనుమకొండ,వరంగల్ జిల్లాల కలెక్టర్లు, జి డబ్ల్యు ఎం సి కమిషనర్, సాగునీటి పారుదల, రెవెన్యూ, కుడా అధికారులతో కలిసి భద్రకాళి చెరువు పూడికతీత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పూడికతీత మట్టిని డంపింగ్ చేసేందుకు ప్రతిపాదిత డంపింగ్ స్థలాలను కలెక్టర్లు అధికారులు పరిశీలించారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేయడంపై సంబంధిత శాఖల అధికారులతో ఇరు జిల్లాల కలెక్టర్లు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత పనుల్లో భాగంగా బ్లాకుల వారీగా మట్టిని తీసి బయటకు పంపించాలన్నారు. గడువులోగా పూడికతీత మట్టి తరలింపునకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. చెరువు మట్టిని డంపింగ్ చేసేందుకు నగరం చుట్టుపక్కల ఉన్న అనువైన స్థలాల జాబితాను రెవెన్యూ అధికారులు వెంటనే సాగునీటి పారుదల శాఖ అధికారులకు అందజేయాలన్నారు. ప్రతిపాదిత ప్రభుత్వ స్థలాల్లో చెరువు పూడికతీత మట్టిని డంపింగ్ చేయాలన్నారు. జూన్ 15వ తేదీ నాటికి చెరువు పూడికతీత పనులు ఆఖరి గడువుగా ఉన్నందున, గడువులోగా పూడికతీతం మట్టి తరలింపు ప్రక్రియ మరింత వేగవంతంగా సాగాలన్నారు. దీనిపై సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో గడువులోగా భద్రకాళి చెరువు మట్టి పూడికతీత పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తమ పొలాల్లోకి చెరువు మట్టిని తీసుకెళ్లేందుకు ఆసక్తి ఉన్న రైతులు సాగునీటి పారుదల శాఖ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ,వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్ సత్యపాల్ రెడ్డి, సాగునీటి పారుదల శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ శంకర్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 29**

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా వరంగల్ మామనూర్ హెలిప్యాడ్ కు మంగళవారం చేరుకోగా , గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే తదితరులు పూల మొక్కలను అందించి ఘనంగా స్వాగతం పలికారు.

## మూతపడిన బార్‌లకు డ్రా పద్ధతిలో ఎంపిక




**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 29**

హనుమకొండ: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గతంలో రెన్యువల్ కాకుండా మిగిలిన నాలుగు 2బీ బార్ లకు సంబంధించి ఇచ్చిన నోటిఫికేషన్ గాను వచ్చిన 491 దరఖాస్తు అభ్యర్థుల సమక్షంలో డ్రా పద్ధతి ద్వారా నాలుగింటిని మంగళవారం ఎంపిక చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వచ్చిన దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సమక్షంలో నాలుగు బార్ లకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య డ్రా తీశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి నీ కలిసిన టీయుడబ్ల్యూజె (ఐ జె యూ)వరంగల్ జిల్లా కమిటీ నాయకులు



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 29**

టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జర్నలిస్టుల ప్రధాన సమస్యల పరిష్కారం గురించి మంగళవారం వినతి పత్రం అందించారు.ఈరోజు వరంగల్ ఉరుసు గుట్ట సమీపం లోని నాని గార్డెన్స్ లో జరిగిన భూభారతి పై ప్రజలకు అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డినీ టీ యు డబ్ల్యు జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్ ,ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్,జిల్లా కమిటీ బాధ్యులు మంత్రిగారిని కలిసి జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను, ఇళ్ల స్థలాలను వరంగల్ జిల్లా లోని వర్కింగ్ జర్నలిస్టులకు కేటాయించాలని వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా యూనియన్ ఉపాధ్యక్షులు కూర్న వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు బొమ్మినేని సతీష్ గౌడ్, చిర్ర రాజు, కమిటీ సభ్యులు ఎండి అక్ర%శీ%, మొహమ్మద్.బాబర్, మొహమ్మద్. బషీర్, షేఖ్ జావిద్, మొహమ్మద్ ముస్తాక్,సీనియర్ యూనియన్ నాయకులు పెరుమాండ్ల మధుసూదన్, కందుల శ్రీధర్, నిమ్మకాయల నరేష్, సిద్ధోజు నితీష్ ,పారిజాతం సంతోష్ కుమార్, పేసరి రాజేంద్రప్రసాద్, రజిని నాయుడు, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు

## దంతాలపెల్లి మండలం కేంద్రంలో భూభారతి చట్టం 25 రెవిన్యూ అవగాహన సదస్సు



**తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్ 29:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన రెవెన్యూ సదస్సు మంగళవారం, దంతాలపల్లి మండల కేంద్రం శ్రీ సాయి బాలాజీ గార్డెన్లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి లుగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచ ంద్రునాయక్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్,లి తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు, ఈ రెవెన్యూ సదస్సులో ఏడి ఎస్ఎల్ఆర్ ఏ. నరసింహమూర్తి, డిఏఓ విజయనిర్మల, స్థానిక తహసిల్దార్ ఉప్పుల సునీల్ రెడ్డి,ఎంపిడిఓ వివేక్ రామ్, ఏఎంసి చైర్మెన్ బట్టు నాయక్, పిఏసిఎస్సీ చైర్మెన్ రామ్మోహన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101